


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

# SUPHALA AKSHARAM

FRIDAY 05TH JUNE 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 79 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 05 జూన్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 79 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

**గాంధీ ఆస్పత్రికి తరలింపు**

హైదరాబాద్,జూన్4 శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఓ ప్రయాణికుడి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించారు. గురువారం సూడాన్ నుంచి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మహ్మద్ అనే ప్రయాణికుడికి.. ఎయిర్‌పోర్టులో ... చేసిన స్క్రీనింగ్ కేంద్రంలో

➤ 2వ పేజిలో..

# నేటి నుంచి భూములకు కొత్త విలువ

- అభ్యంతరాల స్వీకరణకు టోల్ ఫ్రీ నంబరు.. రిజిస్ట్రేషన్ల శాఖలో చాలా మార్పులు తెచ్చాం
- సబ్ రిజిస్ట్రార్ల అధికారాలు తగ్గించాం
- మంత్రిగా 3,500 ఫైళ్లను క్లియర్ చేశా
- ఏ ఫైల్‌పైనా గుడ్డిగా సంతకం పెట్టలేదు
- ఫ్యూచర్ సిటీని ఏ ప్రభుత్వమూ రద్దు చేయలేదు
- ఒకవేళ చేస్తే పరిహారం చెల్లించాల్సి ఉంటుంది: పొంగులేటి



హైదరాబాద్, జూన్ 4 సవరించిన భూముల విలువలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని, ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకునే వారు నూతన విలువల ప్రకారమే స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో భూముల విలువలు సవరించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. గురువారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల విలువలు ఎకరాకు రూ.2.75 లక్షలు, మునిసిపల్ కార్పొరేషన్లలో ఎకరాకు రూ.5లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో ఎకరాకు రూ.10లక్షలు, ఓఆర్ఆర్ లోపల ఎకరాకు రూ.15 లక్షల చొప్పున కనిష్ఠ విలువ నిర్ణయించామన్నారు. సవరించిన భూముల విలువలపై అభ్యంతరాలు తెలిపేందుకు

➤ మిగతా 2వ పేజిలో..



## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి

- మానవ అక్రమ రవాణాను నిరోధించేలా చర్యలు
- సుప్రీంకోర్టు పలు కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,జూన్4 పిల్లల అక్రమ రవాణా నిరోధానికి సంబంధించిన కేసులో విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు.. సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల నియంత్రణపై దృష్టి సారించింది. ఈ కేసులో అమికస్ క్యూరీగా వ్యవహరిస్తున్న సీనియర్ అడ్వకేట్ అపర్ణా భట్ చేసిన సూచనలను పరిశీలించింది. మానవ అక్రమ రవాణాను

➤ మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

- ఉద్యమకారుల సంఘాలను కలిసి వివరాలు సేకరిస్తాం
- అఖిలపక్ష భేటీలో కమిటీ ఛైర్మన్ కేశవరావు

హైదరాబాద్,జూన్4 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కె. కేశవరావు స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం కె. కేశవరావు అధ్యక్షతన ఏర్పాటైన కమిటీతో గురువారం హైదరాబాద్ సచివాలయంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం కేకే మాట్లాడుతూ.. విద్యార్థులు, ఉద్యమకారుల సంఘాలను మళ్లీ కలుస్తామని అన్నారు. అందుకోసం ఉద్యమకారులందరినీ పిలిచి మాట్లాడతామని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని వివరించారు. ఈ అఖిల పక్షం సమావేశంలో అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారని చెప్పారు. విద్యార్థులతో, ఉద్యమకారుల సంఘాలతో అనుబంధం

➤ మిగతా 2వ పేజిలో..

## ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

**ఒకే కుటుంబానికి చెందిన 8మంది దుర్మరణం**

న్యూఢిల్లీ,జూన్4 దక్షిణ ఢిల్లీలోని మాలవీయ నగర్‌లో గల ఫ్లోరిష్ స్టే రెస్టారెంట్‌లో బుధవారం ఉదయం జరిగిన ఘోర అగ్ని ప్రమాదం ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది మృతిచెందడం తీవ్ర విషాదాన్ని నింపింది.గురుగ్రామ్‌లోని సెక్టార్ 46కు చెందిన వివేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్.. మ్యాక్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తండ్రిని పరామర్శించేందుకు ఢిల్లీ వెళ్లారు. ఆయనతో పాటు తల్లి ప్రేమ్ లత, భార్య తర్జనీ అగర్వాల్, ఇద్దరు కుమార్తెలు జివిషా, వారియా, మరో ముగ్గురు బంధువులూ ఉన్నారు. వీరంతా బస చేసేందుకు.. ప్రమాదానికి గురైన ఫ్లోరిష్ స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్‌లో 2 గదులను బుక్ చేసుకున్నారు. వీరు అల్పాహారం తీసుకుంటుండగా ఒక్కసారిగా

➤ మిగతా 2వ పేజిలో..

## కేరళను తాకిన నైరుతి రుతుపవనం

మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక






## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

- వర్షాభావంపై సన్నద్ధం చేయండి
- వ్యవసాయాధికారులకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,జూన్4 వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులను ముందుగానే సన్నద్ధం చేయాలని ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామసభల్లో రైతులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్కువ

➤ మిగతా 2వ పేజిలో..

# కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



నారాయణపేట,జూన్4 మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షిం చారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు. ౼రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలిం చారు. ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

# సూడాన్ ప్రయాణికుడికి ఎబోలా లక్షణాలు

➢ మొదటి పేజీ తరువాయి

పరీక్షలు నిర్వహించారు. ఎబోలో వైరస్ హిస్టరీ ఉన్నట్టు గుర్తించిన వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తయ్యారు. వెంటనే అతన్ని గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ సెంటర్‌కు తరలించారు. శాంపిల్స్ సేకరించి సీసీఎంబీకి పంపించినట్టు గాంధీ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాం

ఉన్న వారిని మళ్లీ కలుస్తామని కె.కేశవరావు తెలిపారు. ఉద్యమకారులందరిని పిలిచి మాట్లాడుతామన్నారు. తెలంగాణ తొలి దశతోపాటు మలి దశ ఉద్యమకారులందరికీ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. ఉద్యమకారులకు న్యాయం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఉద్యమకారులందరితోనూ మాట్లాడతామన్నారు. నష్టపోయిన అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించడానికి ఏర్పాటు చేసిన కమిటీ.. అఖిలపక్ష పార్టీల నుంచి ఇద్దరి చొప్పున పిలిచామని పేర్కొన్నారు. పార్టీలు మాత్రమే కాకుండా ఉద్యోగ, విద్యార్థి, జర్నలిస్ట్, న్యాయవాదులు అందరినీ పిలిచి మాట్లాడతామని వివరించారు. కవులు, కళాకారులు తెలంగాణ సాధన కోసం పని చేసిన అందరిని గుర్తిస్తామన్నారు. ఈ పక్రియ అమరవీరుల ద్వీపంలో ప్రారంభమవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలని, వారిని గుర్తించాలని, అలాగే అందరి నుంచి సూచనలు స్వీకరించాలని నిర్ణయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా సలహాలు, సూచనలు స్వీకరిస్తామని.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విజ్ఞప్తులు స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

ఉద్యమ సమయంలో తన జీవితంలో యవ్వనం పోయిందని.. మమ్మల్ని ఆదుకోవాలని ఉద్యమకారులు కోరుతున్నారని ఎమ్మెల్సీ కోదండరాం తెలిపారు. అందుకోసం ఉద్యమకారుల జేఏసీలు ఉన్నాయని.. వారిందరినీ కలుస్తామన్నారు. అలాగే అన్ని యూనివర్సిటీల జేఏసీలు ఉన్నాయని.. వారితో కూడా సమావేశమవుతామని ఎమ్మెల్సీ కోదండరాం స్పష్టం చేశారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి జేఏసీ, యూనివర్సిటీ జేఏసీలను సంప్రదిస్తామని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ వెల్లడించారు. అందరి సలహాలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని చెప్పారు. స్టేక్ హోల్డర్స్‌ను పిలిచి మాట్లాడతామన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకొని ఉద్యమకారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.

# ఢిల్లీ అగ్నిప్రమాద ఘటనలో మరో విషాదం

ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబంలో ప్రాణాలతో మిగిలిన ఏకైక వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివేక్ అగర్వాల్ తండ్రి రాధేశ్యామ్ అగర్వాల్(80) మాత్రమే. ఒకే కుటుంబంలోని 8 మంది మరణించడంతో గురుగ్రామ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా.. డీఎన్ఏ టెస్టుల అనంతరం బంధువులకు మృతదేహాలను అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 8:30 గంటలకు ఆ రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇరుకైన భవనం కావడంతో వేగంగా మంటలు వ్యాపించాయి. ఎంట్రీ, ఎగ్జిట్ ఒకేచోట ఉండటంతో అందులో ఉన్నవారు తప్పించుకునేందుకు వీలులేకుండా పోయింది. ప్రమాద సమయంలో అందులో సుమారు 40 మంది ఉన్నట్టు సమాచారం. వారిలో 21 మంది చనిపోగా.. కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు కిటికీలు, భవనం పైనుంచి దూకి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులే ఎక్కువ మంది ఉన్నట్టు తెలుస్తోంది. వీరంతా సెంట్రల్ ఆసియా, ఆఫ్రికా నుంచి చికిత్స కోసం అక్కడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఢిల్లీ ప్రభుత్వం బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద ఆ హోటల్‌కు లైసెన్స్ మంజూరు చేసింది. దీని ప్రకారం.. ఆ ప్రాపర్టీలో 6 గదులకే అనుమతి ఉండగా.. బేస్‌మెంట్‌లోని కొన్ని గదులతోపాటు మొత్తం 25 గదులతో ఆ రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.

# కేరళను తాకిన నైరుతి రుతుపవనం

**మరో వారం రోజుల్లో తెలంగాణకు రాక**

తిరువనంతపురం,జూన్4 ఇంతకాలం మండుటెండలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని కబురు వచ్చేసింది. కేరళకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. దాంతో కేరళ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక అక్కడ ఇనుంచి తమిళనాడు, కర్నాటక,ఆంధ్రాలకు విస్తరిస్తాయి. మరో వారంలోపే ఈ రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉంది. అయితే గతంతో పోలిస్తే ఈసారి నైరుతి రుతుపవనాలు కొంత ఆలస్యంగా వచ్చాయి. వాస్తవానికి మే 26వ తేదీననే నైరుతి రుతపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగా అంచనా వేసింది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఆ అంచనాలు తలకిందుల య్యాయి. కాగా రుతుపవనాల ప్రభావంతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలప్పుళ, కొట్టాయం, ఎర్నాకుళం జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో అటు తమిళనాడులోని 15 జిల్లాల్లోనూ రానున్న కొన్ని గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక జారీచేసింది. ఇదిలావుంటే.. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవన కాలంలో (జూన్-సెప్టెంబర్) సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ విభాగం అంచనా వేసింది. దీర్ఘకాల సగటుతో పోలిస్తే 90శాతం వర్షమే ఈ సీజన్‌లో కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఎల్‌నినో పరిస్థితులు ఆవిర్భవిస్తున్నాయని, జూన్‌లో ఇవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో మాత్రం బలంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

నీటితో పంటల సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని అధికారులకు స్పష్టం చేశారు. పంట వ్యర్థాలను కాల్చడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం అన్ని జిల్లాల్లో శాటిలైట్ ఆధారిత పంట వ్యర్థాల కాల్చివేతలపై పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. కొహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపనకు ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు చెప్పారు. రూ. 2,284.32 కోట్లతో కొహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. జూన్ 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఇక వ్యవసాయశాఖకు చెందిన ఖాళీ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామన్నారు. ఈ ఆస్తుల రక్షణ కోసం ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఖాళీ స్థలాల్లో ఎ÷-లాంటేషన్ లేదా లీజు ద్వారా ఆదాయం సమీకరణ చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఫెర్టిలైజర్ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రశంసలు కురిపించిందని చెప్పారు. తెలంగాణ ఎరువుల పర్యవేక్షణ విధానం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్ అమలుకు తెలంగాణను పైలట్ రాష్ట్రంగా ఎంపిక చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యాప్ సమర్థ అమలుకు రాష్ట్రానికి ప్రోత్సాహకాలు అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. జూన్ 4, 6, 8, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. రైతులకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది సేవలు అందించాలని వారికి మంత్రి పొంగులేటి సూచించారు.

## సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల

# నియంత్రణపై దృష్టి

నిరోధించేలా సరోగసీ, ఐవీఎఫ్ కేంద్రాల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు (ఎస్ఓపీ) లేవని ఆమె ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరోగసీ, ఐవీఎఫ్ క్లినిక్స్ నియంత్రణ కోసం తీసుకొచ్చిన ఏఆర్టీ చట్టంలో అనేక నిబంధనలు ఉన్నప్పటికీ, చిన్నారుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక ప్రోటోకాల్ లేదని అపర్ణా భట్ పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనలు ప్రధానంగా వైద్య ప్రమాణాలు, మౌలిక వసతులకే పరిమితమయ్యాయని వివరించారు. ఈ నేపథ్యంలో నిబంధనలను మరింత కట్టుదిట్టం చేసేందుకు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ సూచనలతో సమగ్ర విధానాన్ని రూపొందించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

# నేటి నుంచి భూములకు కొత్త విలువ

టోల్‌ఫ్రీ నంబరు(1800 599 4788)ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. వాట్సాప్ నంబరు (8247619983)కు సైతం ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించారు. ఎలాంటి అక్రమాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతో సబ్‌రిజిస్ట్రార్ల అధికారాలు తగ్గించామన్నారు. సామాన్య రైతు కుటుంబం నుంచి దేవుడి దయతో ఇక్కడి వరకు వచ్చానని, తనకు ఏ శాఖ ఇచ్చినా మనస్ఫూర్తిగా పని చేస్తానని చెప్పారు. రెవెన్యూ శాఖలో అక్రమాలకు పాల్పడిన వారిపై గత పాలకులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తప్పు చేసిన వారిపై విచారణ చేపట్టకుండా.. తప్పించాలని చూశారని దుయ్యబట్టారు. నాలుగేళ్లపాటు ఫైళ్లను తొక్కిపెట్టారని చెప్పారు. రెవెన్యూ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక 3,500 ఫైళ్లు క్లియర్ చేశానని, తప్పు చేసిన వారికి శిక్షపడేలా నిర్ణయాలు తీసుకున్నానని వెల్లడించారు.ఏ ఒక్క ఫైల్‌పైనా తాను గుడ్డిగా సంతకాలు చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వచ్చేవి కాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో అసైన్డ్ భూములను సైతం రిజిస్ట్రేషన్ చేశారని, తామొచ్చాక వాటిని 22ఏ(నిషేధిత జాబితా)లో పెట్టామన్నారు. భూములకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్‌ను డిజిటలైజ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో వచ్చే ఏ ప్రభుత్వం కూడా ఫ్యూచర్ సిటీని రద్దు చేయడం సాధ్యం కాదన్నారు. ఒక వేళ రద్దు చేస్తే పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏడాదిన్నరలో 90 శాతం గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తామని, అసైన్డ్ భూములకు పాలసీ తెస్తామని వివరించారు. కాగా, గచ్చిబౌలి తాలిమ్‌లో జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పనులను మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఈ భవనాన్ని డిసెంబరులోపు అందుబాటులోకి తెస్తామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మార్పులు తీసుకొస్తున్నామన్నారు. తొలి దశలో ఓఆర్ఆర్ లోపల ఉన్న 39సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను 13 క్లస్టర్లుగా విభజించి, ప్రభుత్వంపై భారం లేకుండా ప్రైవేటు నిర్మాణ సంస్థల సహకారంతో ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే 4 ఇంటిగ్రేటెడ్ భవనాలకు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదల ఇంటి కల నెరవేర్చే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్లకు రూ.7వేల కోట్లు చెల్లించామని వివరించారు.

# నగరంలో వరుసగా అగ్నిప్రమాదాలు

**ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణం: తలసాని**

హైదరాబాద్,జూన్4 అగ్నిప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం అమిర్ పేటలోని మైత్రివనం వద్ద అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. ప్రమాదం వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంతో నష్టపోయిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు, కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు అందుబాటులో కి తేవాలని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో స్పందించిన అధికారులను ఆయన అభినందించారు. ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్, ప్రవీణ్ రెడ్డి, సుమిత్ సింగ్, కట్టా బలరాం, సాయి, ప్రదీప్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# అమిర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం

- కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు
- ఆస్తి, ప్రాణనష్టంపై అందని వివరాలు
- రంగంలోకి దిగిన ఫైర్ ఇంజన్లు, పోలీసులు
- అమిర్‌పేట-ఎస్సార్ నగర్ మధ్య ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

హైదరాబాద్,జూన్4 హైదరాబాద్ అమిర్‌పేటలో గురువారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. శ్రీనివాసనగర్ వెస్ట్‌లో, మెట్రో పిల్లర్ నంబర్ - 1043 సమీపంలో ఉన్న కేఎస్సార్ ఫ్యాషన్స్ దుకాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదం కారణంగా మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు వేగంగా వ్యాపించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. భవనంలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా కొనసాగాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అగ్నిప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగిందనే విషయంపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదం కారణంగా అమిర్‌పేట నుంచి ఎస్సార్ నగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పరిసర ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ఇతర మార్గాల వైపు మళ్లిస్తూ పరిస్థితిని నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు, వాహనదారులు అమిర్‌పేట-ఎస్సార్‌నగర్ మార్గాన్ని తాత్కాలికంగా నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. అలాగే విధుల్లో ఉన్న ట్రాఫిక్, అగ్నిమాపక సిబ్బంది, ఇతర అత్యవసర సేవల సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం వివరాలు అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.

# ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్**

జగిత్యాల,జూన్4 రాష్ట్ర ప్రజానికంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందుచూపు లేదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆరోపించారు. వానకాలం పంట సీజన్ మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతున్నా గాని ప్రభుత్వానికి ముందస్తు కార్యచరణ ప్రణాళికను ఇంకా తయారు చేసుకోలేదని వెల్లడించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట రుణాలకు సంబంధించి కార్యచరణను ఇంకా రూపొందించ లేదని ఆరోపించారు. కనీసం ఖరీఫ్ పంటకైనా రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాల కాలంలో ఆరు పంటలు పండాయని, ఇందులో ఎన్ని పంటలకు రైతు భరోసా కల్పించారో ఆయన ఆత్మకే తెలుసని విమర్శించారు. ధాన్యం సేకరణపై కాంగ్రెస్ , బీజేపీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతు గురించి ఆలోచించడం లేదని విమర్శించారు. పప్పు దినుసులు, నూనె గింజలు పండించాలని సలహా ఇస్తున్న ప్రభుత్వం వాటికి ఏ విధమైన ప్రోత్సాహం కల్పిస్తుందో చెప్పడం లేదని పేర్కొన్నారు. కోతుల బెడద నుంచి పంటలను కాపాడేందుకు కోతుల పునరుత్పత్తి నిలుపుదల కేంద్రాన్ని జిల్లాకు ఒకటి ఏర్పాటు చేయాలని, తక్షణమే రైతుకు సోలార్ ఫెన్సింగ్ 50 శాతం రాయితీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో యూరియా అందుబాటులో లేదని, యూరియా యాప్‌ను తొలగించి నేరుగా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**నేడు విశాఖలో టిడిపి సైకిల్ రైడ్**

అమరావతి,జూన్4 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహత్తర కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం చుట్టనుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని సమాజానికి చాటిచెప్పేందుకు సైకిల్ యాత్ర చేపట్టనుందని వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రేపు బాధ్యతగా సైకిల్ వినియోగించాలని అన్నారు. విశాఖపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైకిల్ ప్రయాణం చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచం నేడు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం వంటి సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. ప్రజలు కూడా సైకిల్ యాత్రలో భాగస్వాములు కావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం తగ్గుతుందని, ఇంధన వినియోగం తగ్గుతుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పుకొచ్చారు. చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయన్నారు. 'నా దేశం నా బాధ్యతలో' భాగంగా ప్రతి ఒక్కరూ ఇంధన వినియోగం తగ్గించాలన్నారు. ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకునే ఈసారి మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించి గ్రాండ్ సక్సెస్ సాధించామని తెలిపారు. ప్రజలందరూ సైకిల్ యాత్రలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు 'నేను సైతం' అంటూ ముందుకు రావాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# రేవంత్ పర్యటన..ముందుస్తు అరెస్ట్‌లు

జోగులాంబగద్వాల,జూన్4 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం గద్వాల జిల్లాలో పర్యటన సందర్భంగా పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేశారు. గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు నాయుడును పోలీసులు అర్ధరాత్రి నుంచి హౌస్ అరెస్ట్ చేశారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, కురువపల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్‌ను అరెస్టు చేయడం పట్ల హనుమంతు నాయుడు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై అంక్షలు ఎందుకని నిలదీశారు. మూడు సంవత్సరాల పాలనకే ఇంత అభద్రతాభావమా.. ఇంతటి అరాచకమా? అని మండిపడ్డారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రతిపక్ష పార్టీల సూచనలను, ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకోకుండా హడావుడిగా ప్రాజెక్టుల సందర్శన చేపట్టడం విచారకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండించారు.

# రైతులు ఇబ్బందులను పట్టించుకోని సిఎం

పర్యటనలతో ఒరిగేదేమీ లేదు: నిరంజన్ రెడ్డి

వనపర్తి,జూన్4రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడ్డ సమయంలో కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల సందర్శన పేరుతో హడావుడి చేస్తున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. సీఎం గురువారం పాలమూరు పర్యటన సందర్భంగా పలు ప్రశ్నలు సంధించారు. విపత్తుల సమయంలో రాకుండా , రైతుల సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా చేస్తున్న ఈ పర్యటనలు ఎవరికి ఉపయోగమని నిలదీశారు. సీఎం పర్యటనే వేళ తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సబబు కాదని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- సర్పంచ్ బాలశౌ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జూన్ 04:

ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి వివిధ శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని పడమటిగూడెం సర్పంచ్ బాలశౌరెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని పడమటిగూడెం, శ్రీమన్నారయ ణపురం, కన్నాయిపల్లి, గోవర్ధనగిరి, మండేలగూడెం తదితర గ్రామాలలో గురువారం ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, విద్యుత్తును అవసరం ఉన్నపుడు మాత్రమే వినియోగించ కోవాలని, సోలార్ పవర్ యూనిట్ ను వ్యవసాయంతో పాటు ఇంటి అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం 75 శాతం సబ్సిడి ఇస్తుందని, రైతులు వరి, పత్తి పంటల వైపు మొగ్గు చూపకుండా ప్రత్యామ్నాయ పంటలైన పెసర, కంది. మిన ము, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, సర్పంచులు తోటకూరి సదానందం, తూడి వెంకటేశం రాజశేఖర్ మండల వ్యవసాయాధికారి అక్కిరెడ్డి కరుణాకర్, ఎంపివో మల్లిఖార్జున్. ఎఇవో కల్పన, సిహెచ్ఓ రామ్ కి షన్, ఇరిగేషన్ ఎఇ సింధూ, తదితరులు పాల్గొన్నారు

## దళిత భూముల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి

- జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు మాదిగ మహా శక్తి వినతి




జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన భూముల సేకరణ, ఆక్రమణలు, భూ హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై మాదిగ మహా శక్తి ఆధ్వర్యంలో జాతీయ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళితుల భూములను రక్షించడంతో పాటు రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించాలని, భూ వివాదాలు, ఆక్రమణల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోని అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోతుకుపల్లి నరసింహులు, ఆసంపల్లి శ్రీనివాస్ వాసు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ నతానియల్, ముంజగల విజయ్ కుమార్, వీరస్వామి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మహిళా పోలీస్ ఘనత

- జాతీయ యోగాసన పోటీల్లో కాంస్య పతకం సాధించిన శ్రీలత
- డీజీపీ సి.వి. ఆనంద్‌ను కుటుంబ సమేతంగా కలిసిన మహిళా కానిస్టేబుల్




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 04 అక్షరం న్యూస్:

జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో కాంస్య పతకం సాధించిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత సతీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. 3వ ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్--2026లో సాధించిన విజయానికి డీజీపీ ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పోలీస్ శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీలత కుటుంబ సభ్యులు డీజీపీకి కృతజ్ఞతలు తెలిపారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో నిర్వహించిన 3వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్--యోగాసన పోటీల్లో తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ కూరపాటి శ్రీలత కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మే 23 నుంచి 27 వరకు మధుబన్‌లోని వచ్చేర్ స్టేడియంలో జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ పోలీస్ తరఫున పాల్గొన్న శ్రీలత యోగాసన విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో తెలంగాణ పోలీస్ ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని సబ్ డివిజన్, కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శ్రీలత, తెలంగాణ నుంచి ఈ పోటీలకు ఎంపికైన ఏకైక అథ్లెట్ కావడం విశేషం. గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ పలు బహుమతులు సాధించిన ఆమె, ఇప్పుడు జాతీయ స్థాయిలో పతకం సాధించి మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. శ్రీలత విజయంపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విధుల్లో నిబద్ధతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం ప్రశంసనీయమని కొనియాడారు.

# గట్ల నర్సింగాపూర్ బ్రిడ్జి నిర్మించాలి

- ముంచుకొస్తున్న వర్షాకాలం.. ఆందోళనలో గ్రామస్తులు..
- ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్04/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిమండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో గతేడాది కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న బ్రిడ్జి నిర్మాణంపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, నిలిచిపోయిన శాశ్వత వంతెన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. గత సంవత్సరం సంభవించిన భారీ వరదలకు గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రధాన బ్రిడ్జి పూర్తిగా కుప్పకూలిన విషయం తెలిసిందే. దీంతో చుట్టుపక్కల గ్రామాలకు, మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోవడంతో.. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తాత్కాలికంగా మట్టితో ప్రత్యామ్నాయ దారిని (డైవర్షన్) ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ప్రజలు, రైతులు, విద్యార్థులు ఆ తాత్కాలిక రోడ్డు మీదుగానే నానా అవస్థలు పడుతూ ప్రయాణిస్తున్నారు. మరో కొన్ని రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో గ్రామస్తుల్లో భయం మొదలైంది. ఏమాత్రం భారీ వర్షం కురిసినా.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి కట్ట కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. అదే జరిగితే గ్రామానికి బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. గర్భిణులు, వృద్ధులు అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులకు వెళ్లాలన్నా విద్యార్థులు బడులకు వెళ్లాలన్నా, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### మట్టికట్ట కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.


మరో కొన్ని రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానుండటంతో గ్రామస్తుల్లో భయం మొదలైంది. ఏమాత్రం భారీ వర్షం కురిసినా.. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి కట్ట కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉంది. అదే జరిగితే గ్రామానికి బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోతాయి. గర్భిణులు, వృద్ధులు అత్యవసర వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రులకు వెళ్లాలన్నా విద్యార్థులు బడులకు వెళ్లాలన్నా, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయించి. పనులు ప్రారంభించేలా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారుబోడిగే శ్రీనివాస్ గ్రామ ఉపసర్పంచ్.

# గ్రామాభివృద్ధికి గ్రామసభలే బాటలు

- ఉప సర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి
- బేగంపేట్ గ్రామసభలో కీలక అంశాలపై చర్చ

రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 4 (అక్షరం న్యూస్):

గ్రామ అభివృద్ధికి గ్రామసభలే బాటలు అని బేగంపేట గ్రామ ఉప సర్పంచ్ సందెల రేణుక కుమారస్వామి అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఉప సర్పంచ్ రేణుక కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, గ్రామ సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామసభలో భాగంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సార్ ) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎల్-నినో ప్రభావంతో వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సంరక్షణ చర్యలపై సూచనలు చేశారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధత చర్యలను స మీ ం క్షి ం చా ర ు . అదేవిధంగా ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామ పరిశు భ్రత, జల సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ, వరదల నివారణ చర్యలు, భద్రతా సూచనలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ రేణుక కుమార్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి గ్రామస్థుడు బాధ్యతతో వ్యవహరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ యజ్ఞంబట్ల మానస, ఎంపీ ఓ మూల సమ్మిరెడీ, ఎస్సై తడవేనా శ్రీనివాస్, ర్ ఐ మహేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





## ఎన్టీపీసీ ఏజెన్సీ కార్మికులకు ఉచిత గుండె వైద్య శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

ఎన్టీపీసీ రామగుండంలో విధులు నిర్వహిస్తున్న ఏజెన్సీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలు గుర్తించిన ఏజెన్సీ కార్మికుల కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 13 మంది ఏజెన్సీ కార్మికులకు ప్రముఖ గుండె వైద్య నిపుణులచే ఉచితంగా వైద్య సలహాలు అందించారు. అలాగే ఈసీజీ (ఎలక్ట్రో కార్డియోగ్రామ్), ట్రోప్-టి పరీక్షలు, ఫాలోఅప్ వైద్య పరీక్షలతో పాటు 2డీ-ఈకో పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ఎన్టీపీసీ యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అధికారులు తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా కార్మికుల ఆరోగ్య భద్రతను మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరాన్ని కార్మికులు అభినందిస్తూ, తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎన్టీపీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తకొండ వీరన్నఆలయానికి చెందిన భూముల కౌలు వేలం



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 04/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూముల కౌలు వేలంపాటను గురువారం పర్యవేక్షణ అధికారి నందనం కవిత, కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానానికి చెందిన వివిధ సర్వే నంబర్ల భూములకు కౌలు వేలం నిర్వహించగా, సర్వే నంబర్--95 భూమిని గుర్రాల స్వప్న రూ. 8 వేల కౌలుకు దక్కించుకున్నారు. సర్వే నంబర్లు 28, 29 భూములను ముప్పు వెంకటయ్య రూ. 37,500కు, సర్వే నంబర్--97 భూమిని మంగ రవీందర్ రూ. 9 వేలకు, సర్వే నంబర్--40 భూమిని కొత్తపల్లి రవీందర్ రూ. 3,600కు కౌలుకు పొందారు.

వేలంపాట ప్రక్రియను అధికారులు పారదర్శకంగా నిర్వహించి. దేవస్థాన ఆదాయ వృద్ధికి కౌలు వేలం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముల్కనూర్ పోలీసులు, గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, దేవస్థాన పాలకవర్గ సభ్యులు, చంటాయపల్లి ఉప సర్పంచ్, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి: సులబ్ కార్మికుల డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

సింగరేణి రామగుండం ఏరియా–1 పరిధిలో పనిచేస్తున్న సులబ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు డీజీఎం (పర్సనల్) రవీందర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల జీతాలు అందక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు తెలిపారు. సులబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, వీడీఏ, ఇన్సూరెన్స్, ఉచిత వైద్యం వంటి చట్టబద్ధ హక్కులు కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. సమాజానికి అవసరమైన పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకుని బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్‌సీసీడబ్ల్యూయూ--ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. అశోక్, జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, నాయకులు ఐ. రాజేశం, సులబ్ వర్కర్స్ యూనియన్ ఆర్జీవన్ అధ్యక్షుడు కోట వెంకన్న, ప్రధాన కార్యదర్శి బి. నవీన్, ఉపాధ్యక్షుడు సమ్మయ్య, నాయకులు మల్లేశ్వరి, రామారావు, చంటి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు జూన్ 10 లోపు కూలీ రేట్లు పెంచాలని డి ఎల్ సూచన




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని కూరగాయల మార్కెట్లో పని చేస్తున్న హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రయత్నాలు ఫలితాన్నిచ్చాయి. జిల్లా లేబర్ కమిషనర్ సమక్షంలో హోల్‌సేల్ వ్యాపారులతో పలుమార్లు జరిగిన చర్చల నేపథ్యంలో, దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ లిఎం.ఏ. గౌస్‌లి తెలిపారు. గురువారం గోదావరిఖని కూరగాయల మార్కెట్లో హోల్‌సేల్ వ్యాపారులకు దుకాణాల వారీగా హమాలీల కేటాయింపు కోసం పేర్లతో కూడిన జాబితాను అందజేశామని ఆయన అన్నారు.

హమాలీల కూలీ రేట్ల పెంపు అంశంపై జూన్ 10 లోపు హోల్‌సేల్ వ్యాపారులు, హమాలీ యూనియన్ ఇరు వర్గాలు పరస్పర అంగీకారానికి వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని లిజిల్లా లేబర్ కమిషనర్ (డి ఎల్ సి)లి సూచించారని గౌస్ పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా హమాలీలకు కూలీ రేట్లు పెంచాలని హోల్‌సేల్ వ్యాపారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు లికండె లక్ష్మయ్య, రాంచందర్, జానీ మియా, గాలిపెల్లి సతీష్ పాల్గొన్నారు.

## డైరీ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

- **జూన్ 11లోపు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలి ఎంపీడీవో వీరేశం.**




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 04/అక్షరం న్యూస్:–

బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టు కింద డైరీ యూనిట్ల ఏర్పాటుకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భీమదేవరపల్లి మండల ఎంపీడీవో వీరేశం గురువారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం పాడి పరిశ్రమను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. డైరీ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనుకునే అర్హులైన బీసీ అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులను ఈ నెల 11వ తేదీలోపు భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాల, అర్హతలు ఇతర సమాచారం కోసం మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. అర్హులైన యువత, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని ఎంపీడీవో వీరేశం కోరారు.

## గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: స్థానిక 36వ డివిజన్ పరిధిలోని గోదావరిఖని బస్టాండ్ ఆధునీకరణ పనులకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గురువారం శంకుస్థాపన చేశారు. దాదాపు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న బస్టాండ్ రెనోవేషన్ పనుల్లో భాగంగా సి.సి. రోడ్డు విస్తరణ, ప్లాట్‌ఫామ్ మరమ్మతులు, సానిటరీ పైప్‌లైన్‌ల ఏర్పాటు, బస్టాండ్ ఆవరణలో పెయింటింగ్ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా బస్టాండ్ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బస్టాండ్‌కు వచ్చే వేలాది మంది ప్రయాణికులకు ఈ పనులు పూర్తయిన తర్వాత మరింత సౌకర్యవంతమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అనంతరం బస్టాండ్ ఆవరణను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ప్రయాణికులకు ఇబ్బందిగా బస్టాండ్ లోపల మరియు ఆవరణలో వాహనాలను పార్కింగ్ చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని, బస్టాండ్ చుట్టూ ఎలాంటి అవ్యవస్థకు తావులేకుండా నిర్వహణ చేపట్టాలని సూచిస్తూ డిపో మేనేజర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్, 36వ డివిజన్ కార్పొరేటర్ కల్వల పద్మావతి--రంజిత్, కార్పొరేటర్లు గడ్డం రమాదేవి--శ్రీనివాస్, నెలకంటి రాము, దూళికట్ట సతీష్, తాళ్లపల్లి యుగంధర్, చిరురాల నాగరాజు, చుక్కల లావణ్య--శ్రీనివాస్, కర్రావుల డేవిడ్ రాజు, డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కోసం పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి

- **చట్టసభల్లో 33% మహిళా రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి -- సీపీఐ సీనియర్ నాయకులు కె. స్వామి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే ప్రవేశపెట్టి అమలు చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి లికవ్వంపల్లి స్వామిలి డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన లిజాతీయ మహిళా సమాఖ్య 72వ ఆవిర్భావ దినోత్సవలి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ పోరాటాల ఫలితంగా వచ్చిన 33% మహిళా రిజర్వేషన్ బిల్లును నేటికీ ఆమోదించకుండా, బూటకపు వాగ్దానాలతో కేంద్ర ప్రభుత్వం మహిళలను మభ్యపెడుతోందని ఆయన విమర్శించారు. కుంటి సాకులు చెప్పకుండా వెంటనే బిల్లును ఆమోదించాలని కోరారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరింత పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లిమడికొండ ఓదెమ్మలి మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి లికనకరాజులి, మహిళా సమాఖ్య నాయకులు లిఆసాల రమ, శనిగరపు తిరుమలలి, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు లికరీం, శేఖర్‌లి, ఆఫీస్ కార్యదర్శి లితొడుపునూరి రమేష్ కుమార్‌లి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ధ్రువీకరణ, వైద్య పరీక్షల ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి జేఏసీ నేత కౌశిక్ హరి



ఎన్టీపీసీ గేట్–2 వద్ద కాంట్రాక్టు కార్మికుల భారీ నిరసన

జ్యోతినగర్ ఎన్ టి పి సి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఎన్టీపీసీ యాజమాన్యం అమలు చేస్తున్న పోలీసు ధ్రువీకరణ, వైద్య పరీక్షల విధానాలను వెంటనే రద్దు చేయాలని జేఏసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకుడు కౌశిక్ హరి డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గురువారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్–2 వద్ద జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు విధులను బహిష్కరించి భారీ నిరసన చేపట్టారు. అనంతరం గేట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కౌశిక్ హరి మాట్లాడుతూ, ఎన్టీపీసీ అభివృద్ధికి దశాబ్దాలుగా కష్టపడుతున్న కార్మికులను నేరస్థుల మాదిరిగా చూడటం తగదన్నారు. ప్రస్తుత నిబంధనలకు విరుద్ధంగా తీసుకొచ్చిన పోలీసు ధ్రువీకరణ ఉత్తర్వులు కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన విమర్శించారు. ఏళ్ల తరబడి విశ్వసనీయంగా పనిచేస్తున్న కార్మికులపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అదనపు ఆంక్షలు విధించడం సమంజసం కాదన్నారు. అలాగే ప్రస్తుతం అమలు చేస్తున్న వైద్య పరీక్షలు కార్మికులను శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కార్మికులంతా ఐక్యంగా పోరాడి అనేక హక్కులను సాధించుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, యాజమాన్యం దిగివచ్చే వరకు జేఏసీ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం సానుకూలంగా స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజమల్లయ్య, నాంసాని శంకర్, ఆర్. లక్ష్మణ్, గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, చిలుక శంకర్, బుచ్చన్న, బి. చందర్, ఎం.డి. జమీల్, ఈ. భూమయ్య, తోకల రమేష్, రాజేందర్, పురుషోత్తం, ఏ. శ్రీనివాస్, డి. సత్యం, సిహెచ్. సత్యం, ఎం. రామాచారి, టి. సత్యనారాయణ, కే. మల్లేష్, కే. రాజ్‌కుమార్, టి. రవీందర్, ఏ. రమేష్, మహేందర్, అక్కపాక శంకర్, అజయ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నగరంగా రామగుండంను తీర్చిదిద్దాలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



స్వచ్ఛనగరంగా రామగుండంను తీర్చిదిద్దడానికి నగర పాలక సంస్థ తో ప్రజలు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. వార్డు సందర్శన లో భాగంగా గురువారం 57 వ డివిజన్ ఎన్ టి ఆర్ నగర్ , భవానీ నగర్ తదితర ప్రాంతాల్లో మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ప్రక్క నగర పాలక సంస్థ శుభ్రం చేస్తుంటే మరో ప్రక్క రోడ్లు , కాలువల్లో చెత్త పడవేయడం సరికాదని అన్నారు. ఎవరి ఇంటి ముందు వారు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పెద్ద నగరాల్లో మాదిరిగా కాలనీ సొసైటి లను ఏర్పాటు చేసుకొని పరిశుభ్రతా భాధ్యత తీసుకోవాలని అన్నారు. భవానీ నగర్ లో కొత్తగా నిర్మించిన కల్వర్ట్ ను మరింత వెడల్పు చేయాలని ఆదేశించారు . అలాగే మురుగు నీటి కాలువకు పక్కా డ్రెయిన్ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని అన్నారు. అడ్డగుశీట పల్లి రోడ్డు వెడల్పు పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కాలువపై వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని అన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎమ్ ఎల్ ఎ ఆదేశాల మేరకు నగరాన్ని స్వచ్ఛశీగా రూపొందించడానికి రోజూ ఉదయం 5 గంటల నుండే వీధుల్లో తిరుగుతున్నామని అన్నారు. ఇందిరా నగర్ , సప్తగిరి కాలనీ , వెజిటబుల్ మార్కెట్ ఏరియా లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురి కాకుండా పక్కా డ్రెయిన్ లు నిర్మించడం జరిగిందని అన్నారు. వర్షా కాలంలో ఏ ఇంట్లోకి వరద రాకుండా చర్యలు చేపట్టామని అన్నారు. ఎం ఎల్ ఎ చొరవతో వెయ్యి కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మాట్లాడుతూ గతంలో చిన్న వర్షానికే ఎన్ టి ఆర్ నగర్ లో ఇండ్లలోకి నీళ్ళు వచ్చేవని అన్నారు. గత రెండేళ్ల కాలంలో ఎన్ టి ఆర్ నగర్ లో ఎం ఎల్ ఎ ఎం ఎస్ రాజ్ ఠాకూర్ చొరవతో చేపట్టిన అనేక అభివృద్ధి పనులతో వరద ప్రభావం తగ్గిందని అన్నారు. . మిగిలిన అభివృద్ధి పనులు కూడా త్వరలో పూర్తి చేయించడానికి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముస్తఫా , చిదురాల నాగరాజు , గట్ల రమేష్ , ధూళి కట్ట సతీష్ నగర పాలక సంస్థ ఎ ఇ మనోజ్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా సి ఓ శమంత , ఆర్ పి లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ ఉగ్గె కుమార్




రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూన్ 4 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం రాజాపూర్ (బుధవారంపేట) గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఉగ్గె కుమార్ తన తల్లిదండ్రులు కీ.శే. ఉగ్గె శంకరమ్మ, వెంకటయ్యల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీ సిబ్బందికి మరియు కారోబార్‌కు దుస్తులు పంపిణీ చేశారు. తన మాతృమూర్తి ఉగ్గె శంకరమ్మ 6వ వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సమాజ సేవలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని గౌరవిస్తూ దుస్తుల పంపిణీ చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి-కొమరయ్య పేర్కొన్నారు. గత ఏడాది కూడా ఉగ్గె కుమార్ గ్రామ పంచాయతీకి కుర్చీలు అందజేసి గ్రామాభివృద్ధికి సహకరించిన విషయాన్ని సర్పంచ్ గుర్తుచేశారు. తల్లిదండ్రుల వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శప్రాయమని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి-కొమరయ్య, వార్డు సభ్యురాలు పుల్లెల సుజాత-సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్, నాయకులు మాటేటి రవి, పుట్ట సంతోష్, ఉగ్గె కొమురయ్య, నవీన్, ప్రశాంత్, పుల్లెల వెంకటయ్య, ఉగ్గె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేతి బచావో అభియాన్ - నేల సంరక్షణ యాత్ర కార్యక్రమం నిర్వహణ



రామగిరి, (పెద్దపల్లి జిల్లా), జూన్ 4 (అక్షర న్యూస్):

కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా మరియు వ్యవసాయ శాఖ పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు "కేతి బచావో అభియాన్ - నేల సంరక్షణ యాత్ర" కార్యక్రమాన్ని జూన్ 1 నుండి 30 వరకు పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం రామగిరి మండలంలోని బుధవారంపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి హె శ్రీకాంత్, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డా. టి. వినోద్ కుమార్ రైతులకు నేల సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి కొయ్యను కాల్చడం వల్ల కలిగే నష్టాలు, సేంద్రీయ ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, భూసారాన్ని పరిరక్షించే చర్యల గురించి వివరించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం కారణంగా రైతులు ఎదుర్కొనే సవాళ్లను వివరించి, తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఉంటే రైతులు స్వల్పకాలిక వరి రకాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. రైతులందరూ భూసార పరీక్షలు చేయించుకుని, నేల ఆరోగ్య కార్డులో సూచించిన మేరకు ఎరువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేడే అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ వేడుకలు.

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్04/అక్షరం న్యూస్:-



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామంలో వెలసిన శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి ఆలయం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న శుక్రవారం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించబడతాయని తెలిపారు. అనంతరం భక్తులందరికీ బిక్ష (అన్న ప్రసాద వితరణ), సాయంత్రం పడిపూజ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందగలరని తెలిపారు.

## రామగుండం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు

# ప్రభుత్వ పథకాల సమాచారం ప్రజలకు అందించండి...

- **ఎమ్మెల్యే మక్కాన్సింగ్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అభివృద్ధి కార్యక్రమాల వివరాలు ,ప్రభుత్వ పథకాల సమాచారం ఎప్పటికపుడు ప్రజలకు చేరవేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం 5,6, 7, 8, 9, 35, 36, 37, 38, 47, 48, 49 , 50, 51, 59, 60, డివిజన్ లకు సంబంధించి క్లస్టర్ స్థాయి వార్డు సభను నగర మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన సి ఎస్ పి కాలనీ లోని ఆర్ సి ఓ ఎ క్లబ్ లో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రామగుండం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో మార్పు ప్రస్ఫుటంగా గోచరిస్తున్న విషయం గమనించాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు , ఉచిత విద్యుత్ ,మహిళలకు ఉచిత ఆర్ టి సి బస్సు తదితర పథకాలతో వేలాది మంది లబ్ది పొందుతున్నారని అన్నారు. వరంగల్ , కరీం నగర్ లాంటి నగరాలతో రామగుండం నగరం పోటీ పడి ఉత్తర తెలంగాణ లో ప్రదాన నగరంగా తెలంగాణ లో హైదరాబాద్ తరువాత ప్రముఖ నగరంగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. తమ ప్రయత్నంలో ప్రజలు కూడా చేతులు కలిపి పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛ నగరంగా రూపొందించుకుందామని అన్నారు. వర్షా కాలంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ దఫా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు పోతున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రభావం పడకుండా కాలువల్లో పూడిక తొలగింపు కార్యక్రమం మూడు నెలల ముందుగానే ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. గత 20 ఏళ్లుగా కాలువల్లో సరిగా పూడిక తొలగించకపోవడంతో ఎక్కడికక్కడే పేరుకుపోయిందని అన్నారు. అదనపు వాహనాలు , సిబ్బంది సహకారంతో పూడిక తొలగిస్తుంటే పరుపులు ,టైర్లు వంటి వస్తువులు బయటకు వస్తున్నాయని అన్నారు. కాలువల్లో చెత్త వేయడం వలన నీళ్ళు సాఫీగా ప్రవహించక ఇళ్ళల్లోకి వస్తాయనే విషయం ప్రజలు గ్రహించాలని కోరారు. తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి సముచిత గౌరవశీ ఇవ్వాలని అన్నారు. అలాగే భూ గర్భ జలాలు పెంచడానికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నిబందనలు పాటించి ప్రమాదాలను నివారించాలని అన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. అన్ని విభాగాల అధికారులు కూడా సమన్వయంతో పని చేసి ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా ఇవ్వాలని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన రామగుండశీ నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ రానున్న వర్షా కాలంలో విపత్తులను నివారించేందుకు అలాగే ఎలాంటి విపత్తు నైనా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాల సిబ్బంది సిద్దంగా ఉండాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రారంభానికి ముందే ఎం ఎల్ ఎ ఆదేశాలతో నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాలువల్లో పూడిక తీత పేర గతంలో మాదిరిగా లక్షల రూపాయలు వృధా చేయకుండా నగర పాలక సంస్థ స్వంత వాహనాలు , సిబ్బందిని ఉపయోగించి సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగుతుందని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో వరద ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ముందుగా దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ లక్ష్యానికి అనుగుణగా గత మూడు నెలలుగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు . భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో 8 కొత్త వాటర్ ట్యాంకులు , కొత్త పైప్ లైన్ నిర్మించడానికి ఎం ఎల్ ఎ చొరవతో రూ 100 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. అలాగే మరో రూ 100 కోట్లతో రోడ్లు , కాలువలు , యు జి డి నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని అన్నారు. ఎం ఎల్ ఎ గా ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఎన్నికయిన తరువాత రామగుండంలో రూ 1200 కోట్లతో అభివృద్ధి జరుగుతున్నదనే విషయం ప్రజలు గ్రహించాలని అన్నారు.



ఎ సి పి ముడుత రమేష్ మాట్లాడుతూ వర్షా కాలంలో శిధిలమైన ఇండ్లు , గోడల ప్రక్కన ఉండకూడదని అన్నారు.. తల్లిదండ్రులు తమ పిల్లలు ఫోన్ లో ఏమి చేస్తున్నారో గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళల భద్రత , ప్రమాదాల నివారణకు పోలీస్ సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. రామగుండంలో గంజాయి వినియోగం తగ్గించగలిగామని అన్నారు. పోలీస్ సహాయం అవసరమయినప్పుడు 100 నెంబర్ సంప్రదించాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా ఓటరు జాబితా సర్ కు సంబందించి రామగుండం ఎం ఆర్ ఓ రవీందర్ అవగాహన కల్పించారు. ఓటరు జాబితా 2002 తో ఇప్పటి జాబితా పోల్చి చూసి ధృవీకరించుకోవడం జరుగుతున్నదని అన్నారు. జాబితా నుండి తమ ఓట్లు తొలగిస్తారనే అపోహ పెట్టుకోవద్దని అన్నారు. నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంపత్ ఘన వ్యర్ధ పదార్థాల నిర్వహణ నిబంధనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర పాలక సంస్థ ఎ సి పి శ్రీహరి "జల సంచయ్ జన బాగీధరి" పథకం గురించి వివరించడంతో పాటు ఇంకుడు గుంత నిర్మించుకునే విధానం పై వీడియో ప్రదర్శిస్తూ వివరించారు. నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని వర్షాకాలం లో ప్రమాదాల బారిన పడకుండా రోడ్ల గుంతలు పూడ్చడానికి , శిథిలమైన యు జి డి ఛాంబర్ కవర్ లు ఏర్పాటు చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా ఈ దఫా 1, 80,000 మొక్కలు నాటుతున్నామని తెలిపారు. జులై 1 నుండి ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు. రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి అతుల్య నాయర్ మాట్లాడుతూ వడ దెబ్బ నివారించడంలో భాగంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణా చర్యలు చేపట్టాలని అన్నారు. కాగా ఈ సంధర్భంగా అగ్ని మాపక శాఖ వారు విపత్తుల నివారణకు తీసుకుంటున్న చర్యలు , ఐ సి డి ఎస్ విభాగం ఆద్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పంపిణీ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మౌనిక , సిబ్బంది , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు , ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు: సర్పంచ్ మాచర్ల కుమారస్వామి హెచ్చరిక



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/జూన్ 04/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిమండల పరిధిలోని భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో బెల్ట్ షాపుల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది గ్రామంలోని పలు బెల్ట్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఎవరైనా తిరిగి బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, వార్డు సభ్యులు ప్రేమలత, లలిత, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దర్శనం చేస్తున్న జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు



ఓదెల/ పెద్దపల్లి జూన్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో ముదిరాజుల కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని పెద్దమ్మ తల్లి దర్శనం చేసుకుని ముక్కులు చెల్లించుకున్న మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు సందర్భంగా బోనాల కార్యక్రమానికి వచ్చిన శ్రీనివాస్ దంపతులను శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ తల్లి దయవల్ల ముదిరాజుల కుటుంబాలు అందరూ సంతోషంగా ఉంటూ ఇలా పాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి ముదిరాజ్ బిడ్డ ఆనందంతో ఉండే విధంగా తల్లి చూడాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్ తో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్: పద్మ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్:

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండో వార్డులోని లోతట్టు ప్రాంతాలను మున్సిప ల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కమిష నర్ జగ్జీవన్ తో కలిసిగురువారం పరిశీలిం చారు.ఈ సందర్భంగా రెండవ వార్డ్ కౌన్సిల ర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, కా లనీ వాసులు కాలనీలో నెలకొనిఉన్న సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చా రు.రెండో వార్డులోని కొన్ని ప్రాంతాల్లో స్వ ల్ప వర్షానికే ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతుం డటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని కాలనీవాసులు తెలిపారు.గత కొ న్ని సంవత్సరాలుగా నెలకొనిఉన్న సమస్య ను స్థానిక కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వ రి విద్యాసాగర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసి పనులను కాంట్రాక్టర్‌కు అ ప్పగించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంవల్ల సకా లంలో పనులను ప్రారంభించకపోవడంతో, రానున్న వర్షాకాలంలో మళ్లీ కాలనీలోని ఇండ్లు నీట మునిగే ప్రమాదం ఉందని వా ర్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాం త్, కమిషనర్ జగ్జీవన్ సంబంధిత అధికా రులను అప్రమత్తంచేసి,వెంటనే అంచనా లు (ఎస్టిమేషన్) సిద్ధం చేసి అత్యవసర చ ర్యలు చేపట్టి పనులుప్రారంభించాలని ము న్సిపల్ ఏఈ వినోద్ కుమార్‌ను ఆదేశించా రు.వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామనిఅధికారులు హామీ ఇచ్చా రు.ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వినో ద్ కుమార్,వార్డు అధికారి అవినాష్, ముని సిపల్ సిబ్బందితో స్థానిక వార్డు ప్రజలు పా ల్గొన్నారు.

## రెండోరోజూ అమరావతిలో నారాయణ పర్యటన

- వాగుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- వర్షాకాలం నీటి జాగ్రత్తలపై మంత్రి సూచనలు

అమరావతి,జూన్4 వర్షాకాలం దృష్ట్యా రాజధాని అమరావతిలో వాగుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. వాగుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించింది. పురపాలక శాఖ మంత్రి పి నారాయణ రెండోరోజు గురువారం రాజధాని అమరావతిలో పర్యటించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎన్-9,8,7రోడ్లలో కొండవీటి వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జిల పనుల పురోగతిపై ఆరా తీశారు. బ్రిడ్జిల కింద కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం లేకుండా మట్టి తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు వెడల్పు తక్కువగా ఉన్నచోట మరింత వెడల్పు చేయాలని సూచించారు. నీరుకొండలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాజధానిలో ట్రంక్ రోడ్లు, బ్రిడ్జిలు, వాగుల అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని మంత్రి చెప్పారు. ట్రంక్ రోడ్లపై 43,ఎల్ పి ఎస్ (ల్యాండ్ పూలింగ్)జోన్లలో 32 బ్రిడ్జిలను నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. వర్షాకాలంలో కొండవీటివాగు ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మట్టి తొలగింపు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. శాఖమూరు, పెనుమాక, నీరుకొండ రిజర్వాయర్లలో సగం పని పూర్తయిందని చెప్పారు. కొండవీటివాగు 23.7 కిలోమీటర్లు, పాలవాగు 16.7 కిలోమీటర్లు, గ్రేవిటీ కాలువ 7.84 కిలోమీటర్లు అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. నీరుకొండ రిజర్వాయర్ 440 ఎకరాలలో నిర్మాణం జరుగుతోందని అన్నారు. వైసిపి నాయకులు రైతుల ను రెచ్చగొడుతున్నారని, విభేదాలు సృష్టించి రాజధానిని విధ్వంసం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. అమరావతిపై వైసిపి కమిటీలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుల భూములను వెనక్కి ఇచ్చేస్తామని వైసిపి నాయకులు చెబుతున్నారని, భవనాలు, రోడ్లు, పైపు లైన్లు ల నిర్మాణం పూర్తయ్యాక సిఎంగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. రాజధాని పర్యటనలో మంత్రి వెంట అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్ పర్సన్ డి లక్ష్మీ పార్థసారధి, సి ఆర్ డి ఎ,ఎడిసి చీఫ్ ఇంజినీర్లు ఇతర అధికారులు ఉన్నారు.

## విశాఖ వేదికగా జూలైలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు

### పోస్టర్ ఆవిష్కరించిన విద్యార్థి నాయకులు

విశాఖపట్టణం,జూన్4 భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జాతీయ సమావేశాలు జూలై 13,14,15 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, అధ్యక్షులు రామ్మోహన్ తెలిపారు. గురువారం జగదాంబ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాతీయ సమావేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఎ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్ష నిర్వహణలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో, పరీక్షను రద్దు చేశారని, దీంతో ఈ పరీక్షకు హాజరైన 23 లక్షల మంది అభ్యర్థులు తీవ్రమైన ఆత్మ క్షోభకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. కేవలం నీట్ పరీక్షలు మాత్రమే కాకుండా యుజిసి పరీక్షలు, ఆఖరికి సిబిఎస్ఎస్సి పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి ఉందన్నారు. సిబిఎస్సి పరీక్ష నిర్వహణలో విఫలం చెందిన సి బి ఎస్ సి కార్యదర్శిని తొలగించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం రూపొందించి పంపిస్తుందని చెప్పారు. వాటి పుస్తకాలలో మతాన్ని బోధించే విధంగా వీటి రూపకల్పన ఉందన్నారు. విద్యను కేంద్రీకరించడం సరికాదన్నారు. విద్య వికేంద్రీకరణ జరగాలన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన

- మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూన్ 4/అక్షరం న్యూస్

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన కార్యక్రమం గురువారం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు నెం.1దుర్గామాత షెడ్ సమీపం, యాపల్.వార్డు నెం. 2 శ్రీరామ గ్రౌండ్ సమీపం, యాపల్, వార్డు నెం. 3 అయ్యప్ప దేవాలయం సమీపం, వాటర్ ట్యాంక్ వద్ద, వార్డు నెం. 4 కమ్యూనిటీ హాల్ సమీపం, షిర్కెట్, వార్డు నెం. 5 ట్యాంక్ సమీపం, ఆర్కే-1, సుభాష్నగర్, వార్డు నెం. 6 యూపీఎస్ పాఠశాల సమీపం, రామకృష్ణాపూర్ గ్రామం మరియు యూపీఎస్ పాఠశాల, నార్లపూర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదికతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే వర్షాకాల సన్నద్ధత చర్యలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

వర్షాకాల సన్నద్ధత చర్యలలో భాగంగా కాలువల శుభ్రపరచడం మరియు పూడిక తొలగింపు చేపడతామన్నారు.తాగునీటి సరఫరా, నిర్వహణలో సమస్యలు ఉంటే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. వర్షపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. రోడ్లు మరియు వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 అమలు చేస్తామని తెలిపారు. జల్ సంచయ్ -- జనభాగీదారి కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేసి మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు తక్షణ పరిష్కారం, మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి. వసంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపీకృష్ణ, సిస్టమ్ మేనేజర్ ఏ. శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, మెప్మా టి.ఎం.సి ఏనుగు రఘురామ్ ఇతర మున్సిపల్ సిబ్బంది, ఆరు వార్డుల వార్డు అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




# సుదీర్ఘ చర్చ అనంతరం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ కి సానుకూలం

ఓదెల/ పెద్దపల్లి జూన్.04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఎల్ సి నెంబర్ 33 ఈ. అండర్ బ్రిడ్జి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించడం కోసంపెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఓదెల తహసీల్దార్ ధీరజ్ మరియు రామగుండం సౌత్ సెంట్రల్ రైల్వే ఏ డి ఈ ఎన్ సుశాంత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో హరిపురం రైల్వే అండర్ బ్రిడ్జ్ అంశంపై పెద్దపల్లి కలెక్టరేట్‌లో సుమారు ఒక గంట పాటు చర్చ నిర్వహించారుఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ గ్రామ ప్రజల తరఫున రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. సుదీర్ఘ చర్చ అనంతరం ఎట్టకేలకు రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అంగీకరించడం జరిగిందని దీనికి కలెక్టర్ రైల్వే అధికారులు ఆర్డీఓ సానుకూలంగా స్పందించి దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు నాగరాజు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూహరిపురం గ్రామంలోని రైల్వే క్రాసింగ్ ఎల్ సి నెంబర్33/ఈ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జ్ పనులు 2020 సంవత్సరం నుంచి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాలేదని ఈ అండర్ బ్రిడ్జి నుండి విపరీతమైన వరదనీరు వస్తదని అంతేకాకుండా తుమ్మల కుంట, రాళ్ల కుంట, సూరం కుంట చెరువుల నీరు నిల్వ ఉండటం వల్ల అండర్ బ్రిడ్జ్ వద్ద డెడ్ స్టోరేజ్ సమస్య ఏర్పడి ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ మార్గాన్ని సుమారు 10 గ్రామాల ప్రజలు వినియోగిస్తున్నారని, 400 ఎకరాల వ్యవసాయ భూములకు రాకపోకలు, అనేక అంతరాయం కలుగుతుందని అంతేకాకుండా ఓదెల మండల కేంద్రానికి ప్రయాణం, సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లడం, ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రానికి చేరుకోవడం, గ్రామ శ్మశాన వాటికకు వెళ్లడం వంటి అవసరాలకు ఈ రహదారి అత్యంత కీలకమని వివరించడం జరిగిందని అన్నారుఅందువల్ల ఎల్ సి నెంబర్.33/ఈ వద్ద అండర్ బ్రిడ్జ్‌కు బదులుగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఫ్లైఓవర్ మంజూరు చేయాలని, ప్రస్తుత రైల్వే గేటును యథావిధిగా కొనసాగించాలని, అలాగే ఓదెలకు వెళ్లే ఆర్‌డబీ రహదారిని పునర్నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరడం జరిగిందని అన్నారుఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖల నివేదికల ప్రకారం ఆ ప్రాంతం అండర్ బ్రిడ్జ నిర్మాణానికి అనుకూలంగా లేదని పేర్కొన్నారు. అందువల్ల హరిపురం గ్రామంలో అండర్ బ్రిడ్జ్‌కు బదులుగా ఫ్లైఓవర్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలించి చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారని రైల్వే అధికారులు కూడా ఫ్లైఓవర్ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి అంగీకారం తెలపడం జరిగిందని అన్నారుఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ జిల్లా కలెక్టర్ కి, రెవెన్యూ, ఇరిగేషన్ మరియు రైల్వే శాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడవెల్లి విజయపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, పెద్దపల్లి మాజీ మార్కెట్ చైర్మన్ ఐలయ్య, తుమ్మల లక్ష్మయ్య, తుమ్మల చంద్రయ్య, కాసారపు ఐలయ్య తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రగతికి ప్రత్యేక గ్రామ సభలు దోహదం పడతాయి

- తహసిల్దార్ ధీరజ్ కుమార్

ఓదెల/ పెద్దపల్లి జూన్ 04,(అక్షరం న్యూస్)

గ్రామ ప్రగతి, అభివృద్ధిపై చర్చించుకోవడానికిప్రత్యేక గ్రామ సభలు దోహద పడతాయని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధికి కార్యాచరణ, ప్రణాళిక రూపొందించవచ్చని తహసిల్దార్ దిరాజ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఓదెల మండలంలోని గుండ్లపల్లి గూడెం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు తహసిల్దార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంట మార్పిడి, వ్యవసాయ, ఉద్యానవన శాఖల కార్యాచరణ ప్రణాళిక, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, విపత్తుల నిర్వహణ, పారిశుధ్యం, మొక్కల పెంపకం, జల సంరక్షణ, అరైవ్-అలైవ్ తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.తమ మండల, గ్రామాల్లో ఉన్న అధికారులు శాఖల వారీగా ఏయే కార్యక్రమాలు చేపడుతున్నారు అనే విషయాలపై సంపూర్ణ అవగాహన ప్రజలు కలిగి ఉండాలని అన్నారు.

### ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ

వర్షాకాల సన్నద్ధతపై అధికారులు సూచించిన విషయాలను ప్రజలు పాటించాలని సూచించారు వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయడం గ్రామ పంచాయితీ బాధ్యత అని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయితీ వాహనానికి అందించాలని అన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ వార్డులో చెత్తను వేరు చేసి కంపోస్ట్ షెడ్ కు తరలించే బాధ్యత ప్రతీ వార్డు సభ్యులు తీసుకోవాలని సూచించారు.




మన ఆరోగ్యం పాడవకుండా ఉండాలంటే స్వచ్ఛందంగా ఈ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్రమం తప్పకుండా నీటి ట్యాంకులను బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్వచ్ఛమైన నీటి సరఫరా అందించే బాధ్యత అధికారులపై ఉంటుందని, నీటి సరఫరా, నిర్వహణ సక్రమంగా లేకపోతే ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

### వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ

పంటల వైవిధ్యంపై రైతులు వ్యవసాయ అధికారులు అందించే సలహాలు, సూచనలు పాటించాలని, ఎల్నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, పత్తి, తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు.వరిలో సన్న వడ్లను సాగు చేస్తే బోనస్ అందించడం జరుగుతుందని, సన్న వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు

### ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ

.అరైవ్ - అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య నియంత్రించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ప్రతీ నెల రోడ్డు భద్రత సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి అవసరమయ్యే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓ లకు ప్రజలు సహకరించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శాల మేరకు ఈ ఈ నెల 25 వ తేదీ నుండి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు పర్యావరణ అంశాలపై కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ది రాజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి ఎస్సై దికొండ రమేష్ వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ నీటిపారుదల శాఖ ఏఈ కరెంటు ఏఈ తోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రజలు బిఎల్వోలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తాయి



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 04 (అక్షరం న్యూస్ )

చొప్పదండి,ప్రభాతవార్త:క్రీడలు ప్రతి వ్యక్తికి మానసిక స్థైర్యాన్ని కలిగిస్తాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలో గత వారం రోజులుగా బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లో గెలుపొందిన వేములవాడ జట్టుకు విన్నర్ కప్, కరీంనగర్ జట్టుకు రన్నర్ కప్పు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రజలసమస్యలపరిష్కారానికేవార్డుసభలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్: తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్ర మంలో భాగంగా, గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 1,2,3 వార్డులలో ముని సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మునిసిపల్ చైర్మన్ జగ్జీవన్ తో కలిసి వార్డు సభలనువిజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ లు తమ వార్డులోని ప్రతి ఒక్క సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావాలని, సం బంధిత వార్డ్ ఆఫసర్లకు తమ సమస్యలపై దరఖాస్తులు అందించాలని సూచించారు. అనంతరం వివిధ వార్డులలో నెలకొని ఉన్న సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీ కరించి, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగాసంబంధిత అధికారులకుసూచనలు జా రీ చేశారు. వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ సంబంధిత వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, విద్యుత్ శాఖ,వ్యవసాయ శా ఖ అధికారులు,వార్డుల అభివృద్ధి, పారిశు ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో పాటు, మౌలికసదుపాయాలకుసంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్ర మంలో మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మునిసిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ కౌన్సిలర్లు గాయత్రి శ్యాంసుందర్, మహేశ్వరి విద్యాసాగర్, కౌసరున్నిసా అబ్దుల్ రఫీక్, వివిధ వార్డుల వార్డ్ ఆఫీసర్లు, ఏఈ వినోద్ కుమార్, వివిధ శాఖ అధికారులు వార్డు ప్ర జలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ సభలు

**ఆర్డిఓ: ఆర్. ప్రభాకర్**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్: ప్రజల సమస్యలను తక్షణమే పరి ష్కారం చూపేందుకే, ప్రభుత్వం ప్రజా పాల న ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభల నునిర్వహిస్తుందని, ఎల్లారెడ్డి ఆర్డి ఓ ఆర్ ప్రభాకర్ అన్నారు.గురువారంఎల్లారెడ్డిమండల కేంద్రంలోని అన్నాసాగర్ గ్రామంలో గ్రా మ సభనునిర్వహించారు. ఈ సభకు ఆర్డి ఓ ఆర్. ప్రభాకర్ తాసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీడీవో తాహీరా బేగం తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వంప్రతిష్టా త్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్య క్ర మాన్ని చేపట్టిందని అన్నారు. అధికారు లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని సూచించారు. రాను న్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రైతు లు పంట మార్పిడి విధానాలను అనుసరిం చి, వ్యవసాయ శాఖసూచనల మేరకు శాస్త్రీ య పద్ధతుల్లో సాగు చేపట్టాలని అన్నారు. 2026లో చేపట్టనున్న ఎస్ ఐ ఆర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస భ అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కా ర్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ సెక్రటరీ తదితరులు గ్రామస్తు లు పాల్గొన్నారు.

# వర్షానికి తడిసిన జొన్నలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ :కంగ్టి /జూన్ 4/అక్షరం న్యూస్ : గురువారం కురి సిన భారీ వర్షానికి తడిసి ముద్దైన జొన్నల ను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపా ల్ రెడ్డి పరిశీలించారు అకాల వర్షాలకు జం గి (బి) గ్రామ పరిధిలో కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన సుమారు 50 లారీల జొ న్న పంట పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఘటనాస్థలికి చేరుకొని తడి సిన జొన్న పంటను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నెలల తరబడి కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉందనీ.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ,స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం కారణంగా కొను గోలు కేంద్రాల్లో జొన్నలు పేరుకుపోయి చివరకు వర్షానికి తడిసి రైతులు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు.రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానా లు అవలంబిస్తోందని మండిపడ్డారు.ఎన్ని కల సమయంలో రైతుల కోసం పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇ ప్పుడు రైతులను గాలికొదిలేశారని విమ ర్శించారు.స్థానికఎమ్మెల్యే రైతుల సమస్య లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో పూ ర్తిగా విఫలమయ్యారని, రైతుల పట్ల చిత్త శుద్ధి ఉంటే వెంటనే నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.త డిసిన జొన్న పంటను వెంటనే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సర్పం చ్ మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంబాజీ రావు, సాయ గౌడ్,దత్తు రావు, దర్జీ రమేష్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ - జగిత్యాల నేషనల్ హైవేకు 2500 కోట్ల నిధుల మంజూరు చేయించిన బండి సంజయ్

**బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు తాడూరి శివకృష్ణ**



చొప్పదండి /కరీంనగర్,జూన్ 04 (అక్షరం న్యూస్ )

ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణలోని జాతీయ రహదారుల విస్తరణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపడం హర్షనీయమని, దీనికి కృషి చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బీజేపీ నాయకులు తాడూరి శివకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.గురువారం రోజు పత్రిక ప్రకటనలో తాడూరి శివకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన కరీంనగర్ -జగిత్యాల జాతీయ రహదారి (ఎన్ఎచ్ -563) రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం (సుమారు 2500 కోట్ల నిధులను) మంజూరు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ రోజు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కరీంనగర్ టూ జగిత్యాల నేషనల్ హైవే విస్తరణను సాంక్షన్ చేయడం ఉమ్మడి జిల్లా ప్రజలకు ఒక గొప్ప వరం అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ... దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, బండి సంజయ్ కుమార్ కు జిల్లా ప్రజల పక్షాణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రవాణా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ, పట్టుదల వల్లే ఈ రోజు కరీంనగర్ - జగిత్యాల నేషనల్ హైవే విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టుకు బీజం పడటం బండి సంజయ్ సాధించిన విజయమని స్పష్టం చేశారు.? ఉత్తర తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తూ, ఈ ప్రాంత రోడ్డు ప్రమాదాల నివారణకు, సులభతర ప్రయాణానికి అత్యంత కీలకమైన 58.8 కిలోమీటర్ల మేర సాగే కరీంనగర్–జగిత్యాల ఫోర్-లేన్ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ప్రధాని మోదీ, నితిన్ గడ్కరీలకు కృతజ్ఞతలు తెలిపారు.

కరీంనగర్ టూ హన్మకొండ రహదారి ఏవిధంగానైతే పూర్తైందో అదే విధంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కూమార్ నాయకత్వంలో త్వరలోనే కరీంనగర్ టూ జగిత్యాల నేషనల్ హైవే పనులు పూర్తైతాయని అన్నారు. ఈ జాతీయ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే కరీంనగర్ నుండి కొండగట్టు మీదుగా జగిత్యాల ప్రయాణించే వాహనదారుల ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు ప్రమాదాలు నివారించబడుతాయని అన్నారు. అంతేకాకుండా కరీంనగర్ టూ జగిత్యాల నేషనల్ హైవే నాగ్ పూర్ హైవే కు కలవడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. ఈ రహదారి ద్వారా పరిశ్రమలు, వ్యాపారాలు, ఉపాధి అవకాశాలు పెరిగి ప్రాంతీయ ప్రగతి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత గొప్ప ప్రాజెక్టుకు మంజూరు ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులునితిన్ గడ్కరీ మరియు బండి సంజయ్ కుమార్ గారికి కరీంనగర్ ప్రజల పక్షాణ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# అకాల వర్షానికి తడిసిముద్దయినధాన్యం

**ఆందోళనలో రైతులు**



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ :సిర్గా పూర్ /జూన్ 4/అక్షరం న్యూస్ :సిర్గాపూర్ మండలం కేంద్రమైన అంతర్గామలో భారీ వర్షం కురిసింది. దీంతో స్థానిక మార్కెట్ కొనుగోలు కేంద్రాల వద్ద జొన్నలు,వరి ధాన్యం తడిసి ముద్దయింది. వాతావరణం మార్పు ల వల్ల ఒక్కసారిగా ఆకాశం మేఘవృతమై దట్టంగా మబ్బులు వ్యాప్తి చెంది ఎడతెరిపి లేకుండా సుమారు రెండు గంటల పాటు వ ర్షం పడింది.దీంతో విధులన్నీ జలమయమయ్యాయి.పొలాల్లో వర్షపు నీరు ప్రవహిం చాయి. దాన్యంపై కవర్లు కప్పినప్పటికీ వి ధుల్లోకి నీరు రావడం వల్ల వరి జొన్నలు మొత్తం తడిసి ముద్దయ్యాయి. రైతులు క ష్టపడి పండించిన పంట నీళ్లపాలు అయిం దని రైతులుఆందోళన చెందుతున్నారు. ప్ర భుత్వం వెంటనే జొన్నలు, వరి ధాన్యం కొ నుగోళ్ళను త్వరగా పూర్తి చేయాలని డి మాండ్ చేశారు.

# ప్రభుత్వఆసుపత్రిలో ఉచిత కంటిపరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో జిల్లా అంధత్వనివారణ సంస్థఆధ్వర్యంలో గురు వారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన ట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ర వీంద్ర మోహన్ తెలిపారు.నేత్ర వైద్య సహా య అధికారి బి.హరికిషన్ రావు ఆధ్వర్యం లో 41 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వీరిలో ఏడుగురికి మోతి బిందు ఉన్న ట్లు గుర్తించి, ఐఓఎల్ కంటిఆపరేషన్ నిమి త్తం బాన్సువాడ లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు.మరో 21మందికి కంటిఅద్దాలనుసూచించగా,ఒకరిని మెరుగై న చికిత్సకు హైదరాబాదులోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రికి పంపించినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్, వైద్య సహాయ అధికారి బి. హరికిషన్ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అల్కలాంబపై తప్పుడు కేసులు తక్షణమే ఎత్తివేయాలి

- కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి మహిళా కాంగ్రెస్ అల్టిమేటం.
- రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ డిమాండ్.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :జూన్ 4: అక్షరం న్యూస్ – : గత పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్ కోసం ఉద్యమం చేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అల్కలాంబపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం బనాయించిన తప్పుడు కేసులను తక్షణమే ఉపసంహరించుకుని, ఆమెను బేషరతుగా విడుదల చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వేదికగా జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ ఉద్యమ సందర్భంగా బీజేపీ ద్వంద రాజకీయ నీతిని దేశ రాజధానిలో ఎండగట్టినందుకే అల్కలాంబపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ ఉద్యమంలో తమ కుటిల నీతిని ఎండగట్టినందుకు తప్పుడు కేసులు పెట్టడం దారుణమని, వెంటనే వాటిని వెనక్కి తీసుకోకపోతే తెలంగాణతో పాటు యావత్ భారత దేశ వ్యాప్తంగా మహిళా సాధికారత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అల్కలాంబకి మద్దతుగా గురువారం తెలంగాణ నుంచి అనేకమంది మహిళా ప్రతినిధులు ఢిల్లీలోని జాతీయ కాంగ్రెస్ కార్యాలయం వద్దకు చేరి తమ సంఘీభావాన్ని తెలిపారని ఆమె వెల్లడించారు.మహిళల హక్కుల కోసం పోరాడుతున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని, కేంద్రం తన నిరంకుశ వైఖరిని మానుకోవాలని జ్యోతి భీమ్ భరత్ స్పష్టం చేశారు.



# బాధితులకు 'ముఖ్యమంత్రి సహాయనిధి' అండ

- 51 మంది లబ్ధిదారులకు ?16.16 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..
- ఖమ్మం రూరల్, ఏదులాపురం వాసులకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అందజేత..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జూన్ 4( అక్షరం న్యూస్)

ఖమ్మం : వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్



చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 51 మంది లబ్ధిదారులకు రూ. 16,16,500 విలువైన చెక్కులను దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. లబ్ధిదారుల్లో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన వారు 30 మంది, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన వారు 21 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మార్కెట్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేశాం

**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్రెడ్డి.**



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / అక్షరం న్యూస్ : జూన్ 04 : ఆలేరు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఎఫ్పీఓ ధాన్యం కొనుగోలు పూర్త య్యిందని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్రెడ్డి, ఆలేరు తహసీల్దార్, ఆంజనేయులు వేర్వేరుగా తెలియ జేశారు. మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్రెడ్డి మాట్లాడుతూ ఆలేరు తహసీల్దార్ ఆంజనేయులు, మార్కెట్ సెక్రెటరీ పద్మజ, డైరెక్టర్లతో కలిసి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు పూర్తయ్యే ందుకు సమన్వయంతో పని చేశామన్నారు. ఆలేరు, తుర్కపల్లి, రాజపేట, యాదగిరిగుట్ట, మోట కొండూరు, మండలాలల పరిది 69 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభిం చామన్నారు. కొన్ని సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, మరికొన్ని సెంటర్లలో ధాన్యం కొనుగోలు సెంటర్లలో పాడీ క్లీనర్, వెయింగ్, మ్యాచర్ మిషన్లు, టార్పాలిన్లకు ఎక్కడా లోటు లేకుండా చూశామని చెప్పారు. లారీల కొరత లేకుండా ప్రత్యేకంగా తహసీల్దార్ ఆంజనేయులు ఆలేరు మార్కెట్ను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ పని చేశారని అభినందించారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగిందన్నారు. దీనికి మార్కెట్ కమిటీ నుండి పూర్తి సహకారం అందించామన్నారు. ఇప్పటివరకు 431 మంది రైతులు మార్కెట్కు ధాన్యం తీసుకువచ్చారని, పూర్తిస్థాయిలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేశామన్నారు. 80 లారీలు, 20 డీసీఎంల ద్వారా మిల్లర్లకు, 78, వేల 361 బస్తాలు ఎగుమతి చేశామన్నారు. మొత్తం 31,344, 40 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించామన్నారు. మార్కెట్ వచ్చే చివరి ధాన్యం వరకు కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు సహకరించిన మీడియా సోదరులకు, హమాలీ కార్మికులకు, లారీ యజమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిర్లా ఐలయ్య జన్మదినం సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : జూన్ 04 : గురువారం రోజు 6వ తారీకున ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బిర్లా ఐలయ్య జన్మదిన సందర్భంగా గురువారం యాదగిరిగుట్టలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, పులిగిల్ల శివనాగేందర్, పచ్చిమట్ల మనోజ్ గౌడ్, కొడదల అంజయ్య, కౌకుంట్ల బాల్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, గంధ మల్ల వెంకటేష్ గౌడ్, ములుగు నరసింహ, ఎస్కే జమాల్, రాంపల్లి రజినీకాంత్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఆ ధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు కురుమ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నా యకులతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మద న్ మోహన్ కృషికి గుర్తింపుగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ,ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు అడవి లింగాల గేట్ వద్ద, లింగంపల్లి వద్ద ఉన్న వంతెనలు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలి సిందే. ఈ ప్రాంతప్రజలు వంతెనల నిర్మాణం కోసం ఎదురుచూస్తుండగా, ప్రజల సమస్య లను ప్రత్యక్షంగా గుర్తించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రూ. 8.5 కోట్ల నిధులు మంజూరు చేయించి, నూతన వంతెనల నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా మాట్లాడుతూ స్థానిక ఎమ్మె ల్యే మదన్మోహన్ నియోజకవర్గ ప్రజల కష్టా లను, తన కష్టాలుగా భావిస్తూ, అధికారు లు, కాంట్రాక్టర్లు, సంబంధిత మంత్రులతో ని రంతరం సమన్వయం చేస్తూ, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావ డంలోకీలక పాత్రపోషించారనీఅన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రవాణా సౌక ర్యాల మెరుగుదల, ప్రజల భద్రత విషయం లో ఆయన చూపిస్తున్న చిత్తశుద్ధి అభినం దనీయంమని నిధులు మంజూరు చేయిం చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : నిరుడు సర్వేశ్ ముదిరాజ్

- ఆన్లైన్ మోసాల నుంచి రక్షణకు అవగాహనే ఆయుధం.
- ఫేక్ లింకులు, ఫిషింగ్ సందేశాలతో భారీ మోసాలు.
- మ్యూల్ అకౌంట్ల ద్వారా విదేశాలకు మళు ్లతున్న మోసగాళ్ల డబ్బు.
- సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలి.
- వ్యక్తిగత వివరాలు పంచుకుంటే ఆర్థిక నష్టాలు తప్పవు.



రంగారెడ్డి జిల్లా : శంకర్పల్లి : జూన్ 4: అక్షరం న్యూస్ –:

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజలు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిరుడు సర్వేశ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లను ఉపయోగించి అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. నేటి డిజిటల్ యుగంలో బ్యాంకింగ్, షాపింగ్, ఉద్యోగాల అన్వేషణ, పెట్టుబడులు వంటి అనేక సేవలు ఆన్లైన్ ద్వారా జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా యువత, ఉద్యోగార్థులు, వృద్ధులు వీరి బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆన్లైన్ మోసాలు ప్రస్తుతం అత్యంత వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలలో ఒకటిగా మారాయని చెప్పారు. లాటరీలు వచ్చాయని, తక్కువ ధరలకు విలువైన వస్తువులు అందిస్తామని, ఇంట్లో నుంచే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి అనేక మందిని మోసగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారని వివరించారు. ఇటువంటి ఆఫర్లను నమ్మే ముందు పూర్తి వివరాలు పరిశీలించాలని సూచించారు. ఫిషింగ్ మోసాలు కూడా ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని తెలిపారు. బ్యాంకులు, ప్రముఖ సంస్థల పేర్లతో నకిలీ సందేశాలు, ఈ–మెయిల్స్ పంపించి ప్రజల వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, పాస్వర్డ్లు, ఓటీపీలను సేకరించి ఖాతాలను ఖాళీ చేస్తున్నారని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, పిన్ నంబర్లు, పాస్వర్డ్లను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. మ్యూల్ అకౌంట్ల పేరుతో నిరుద్యోగులు, అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాలను అద్దెకు తీసుకుని మోసం చేసిన డబ్బును ఇతర దేశాలకు మళ్లించే నేరాలు కూడా పెరుగుతున్నాయని సర్వేశ్ ముదిరాజ్ తెలిపారు. కొంత కమీషన్ ఇస్తామని చెప్పి ఖాతాలను ఉపయోగించుకునే వ్యక్తులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

రాన్సమ్వేర్ వంటి సైబర్ దాడులు వ్యక్తులతో పాటు సంస్థలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. కంప్యూటర్లలోని సమాచారాన్ని లాక్ చేసి తిరిగి ఇవ్వాలంటే భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం వంటి ఘటనలు జరుగుతున్నాయని, ముఖ్యమైన డేటాను ఎప్పటికప్పుడు బ్యాకప్ చేసుకోవడం అవసరమని సూచించారు. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. తెలియని వ్యక్తులు పంపిన లింక్లపై క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద యాప్లను డౌన్లోడ్ చేయకూడదని, సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లు ఉపయోగించాలని సూచించారు. అలాగే ఉద్యోగాలు, పెట్టుబడులు, బహుమతుల పేరుతో వచ్చే కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్లైన్ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, అలాగే జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని నీరుడు సర్వేశ్ ముదిరాజ్ సూచించారు. ప్రజల్లో అవగాహన పెరిగితేనే సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి తమ ఆర్థిక, వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## బీర్ల ఫౌండేషన్ నీరు పేదలకు అండ



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : జూన్ 04 : గురువారం రోజు తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో తుటి నర్సింహా మరియు తుటి గుండమ్మా మరణించారు. ఆ కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ శివరాత్రి లావణ్య జాహంగిర్ ఇతర నాయకులు పరామర్శించి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలన్న. బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్ల అనిత సహకారంతో 100 కే జి ల బియ్యం బ్యాగ్స్ సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్డ్ మెంబర్ తుటి సుమలత మరియు మహేష్. కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు సింగం ప్రభాకర్,బోసు కృష్ణ, పల్లపు నర్సిములు, శివరాత్రి పరుశరాములు,దాసరి పెంటయ్య, కొండ ప్రవీణ్, శివరాత్రి బాబు, శివరాత్రి విజయ్, శివరాత్రి బాబు, బోసు భాను, ఏం.డి జహంగీర్, వరికుపల రవి పాల్గొనడం జరిగింది.

## యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ప్లాస్టిక్ పై అవగాహన సదస్సు



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట /అక్షరం న్యూస్ : జూన్ 04 : కాలుష్య రహిత సమాజం కోసం యువత కృషి చేయాల్సిన అవసరం ఉంది అని నల్లగొండ కాలుష్య నియంత్రణ మండలి, నోడల్ ఆఫీసర్ భువనగిరి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం వెంకన్న పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల లో చిన్న ప్లాస్టిక్ ను కూడ వినియోగించవద్దు అని చెప్పండి అని విద్యార్థులకు సెమినార్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పేపర్ మేకింగ్ పోటీ లలో ముగ్గురేసి చొప్పున ప్రతిభ కనపరిచిన వారికి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా నేటి సమాజంలో కాలుష్యం బారిన ఎదురవుతున్న ఇబ్బందులపై వివరించారు. ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రమేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాజెక్టు ఎనలిస్ట్ దొంత తేజస్విని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే బాలరాజు, టి రామకృష్ణ, ఎండి అత్తర్ ఫరీన్ విద్యార్థినీ విద్యార్థులు రామ్ చరణ్, సుష్మ, మౌనిక, శ్రీలత, సన్నీ, కరుణాకర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించా ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / అక్షరం న్యూస్ : జూన్ 04 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు మరియు ఉపాధ్యాయులకు పి ఆర్ సి వెంటనే ప్రకటించాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమీషన్ వేసి 3 సంవత్సరాలు కావొస్తున్న ఇంతవరకు ఉద్యోగులకు వేతన సవరణ చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కలిసి వేతన సవరణ సాధించు కోవాలని పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు అడ్డంకిగా ఉన్న జి ఓ నెం.2 ను సవరించటంతో పాటు, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయుల ఉన్నత చదువులకు అడ్డంకిగా ఉన్న మెమో నెం.26559 ను రద్దు పర్చాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన సలహాదారులు బండారు రవి వర్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేయాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా శ్రీ ఎర్ర రఘు (స్కూల్ అసిస్టెంట్) జెడ్.పి.హెచ్.ఎస్ . పులిగిల్ల,వలిగొండ మండలం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బొడ్డు కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి యాదగిరి, వస్కుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు గంటెపాక స్వామి, జిల్లా కోశాధికారి గూడెపు పరుశ రాములు, జిల్లా నాయకులు నల్ల స్వామి, శ్రీ నరాల కృష్ణ,నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాధికారికి సన్మానం

కామారెడ్డి జిల్లా/కామారెడ్డి; ఎల్లారెడ్డి/జూన్ 4/అక్షరం న్యూస్: కామారెడ్డి జిల్లా విద్యాధికారిగా బదిలీపై వచ్చిన మల్లికా ర్జున్ ను తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు.) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యం లో గురువారం ఆయనకు మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు అనంతరం టి.టి.యుడైరీని బహుకరించా రు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్య క్షులు మహమ్మద్ ముజిబొద్దీన్, ప్రధాన కా ర్యదర్శి కాంబ్లె గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండ్రె శ్రీనివాసులు,మహిళా సెక్రటరీ షాహె దా పర్వీన్, ఉపాధ్యక్షులు ఇష్రత్ సుల్తానా, ఉపాధ్యాయులు అంత్యోదయ్, నాగ్ నాత్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609